క్లుప్తంగా

పరీక్షా సామగ్రి అందజేత



విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేస్తున్న దాత, ఉపాధ్యాయులు

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు జబ్బార్ సోమవారం పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిఒక్కరూ చేయూతనందించి ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని శివాజీనగర్‌కు చెందిన కిడ్నీ బాధితురాలు ఇంజమూరి అరుణ కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జిలకర రామస్వామి, కందిబండ శ్రీనివాస్‌రావు, సూర్యనారాయణరెడ్డి, రామకృష్ణ, విశ్వనాథం, ఎల్లయ్య తదితరులున్నారు.

వైద్య సిబ్బందికి సన్మానం



సన్మానిస్తున్న బాపూజీ యూత్ సభ్యులు

హుజూర్‌నగర్ రూరల్ : మండల పరిధిలోని గోపాలపురంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నెల రోజులుగా గ్రామాల ప్రజలకు సేవలందిస్తున్న వైద్య సిబ్బందిని బాపూజీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు అంబల్ల నరేష్, కార్యదర్శి ఇందిరా, గ్రామస్తులు పాల్గొన్నారు.

19న మల్లు స్వరాజ్యం వర్ధంతి

నడిగూడెం : మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 19న వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, లతీఫ్‌బాబు, రేఖ తిరపయ్య, సుధాకర్‌రెడ్డి, హనుమయ్య, వెంకటనారాయణ, పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా కొండేటి రాంరెడ్డి



మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా స్థానికుడు, దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొండేటి రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం రాంరెడ్డి స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో తనతో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులుగా గుండెపంగు శంభయ్య, బోయిళ్ల అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుండెపంగు ముత్యాలును ఎన్నుకున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2022–23 విద్యా సంవత్సరానికి గాను తెలుగు బోధించడానికి అతిథి అధ్యాపకుడి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను కాలేజీలో స్వయంగా అందజేయాలని కోరారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉన్న అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని, నియమ, నిబంధనల ప్రకారం నియామకం ఉంటుందని పేర్కొన్నారు.

భయం వీడితేనే విజయం

హుజూర్‌నగర్ : విద్యార్థులు భయం వీడితేనే విజయం సాధిస్తారని ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ ఆశీకుమార్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని ఎండీఆర్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించి అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మనకు పుట్టుకతో భయం అనేది తెలీదని, ఇది మధ్యలో వచ్చి మనకి తెలియకుండానే మనలో ఒక నెగటివ్ ఫీలింగ్‌ని సృష్టిస్తుందని అన్నారు. దానిని పాజిటివ్ దృక్పథం, ధైర్యం అనే ఆయుధాలతో పోగొట్టుకోవడం తప్ప వేరే మార్గం లేదని చెప్పారు. ప్రస్తుత పరీక్షల సమయంలో ఎలా చదవాలి, చదివింది పరీక్షల్లో రాసేందుకు ఎలా గుర్తుపెట్టుకోవాలో వివరించారు. హెచ్‌ఎం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ తొలగిస్తేనే దారి

- అజ్మీరాతండాలో రోడ్డుకు అడ్డంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్
- అమీనాబాద్‌లోనూ ప్రమాదకరంగా..
- తొలగించాలని ప్రజల వేడుకోలు

అనంతగిరి : మండలంలోని ఖానాపురం 10వ వార్డు అజ్మీరాతండాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. 16 ఏళ్ల క్రితం విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను రహదారిపై అడ్డంగా ఏర్పాటు చేశారు. దీంతో ఆనాటి నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ దారిలో వెళ్లాలంటేనే జంకుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ పక్కన అడ్డదిడ్డంగా ఎర్త్ వైర్లు పరిచి ఉన్నాయని, ఏమాత్రం ప్రమాదం సంభవించిన మృత్యువు తప్పదని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఆ మార్గంలో చర్చి, ఇళ్లు ఉన్నాయని అయినా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రజలు ఆ మార్గం గుండా వెళ్లకపోవడంతో రోడ్డు నిరుపయోగంగా మారిందని తెలిపారు.



అజ్మీరాతండాలో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



అమీనాబాద్ గ్రామంలో రహదారి వెంట ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

పాఠశాలల పక్కనే..

మండలంలోని అమీనాబాద్, గోల్‌తండా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ పక్కన ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, ముఖ్యంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పొలాలకు ట్రాక్టర్లలో గడ్డి, ఎరువులు తరలించేటప్పుడు విద్యుదాఘాతంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా అమీనాబాద్‌లో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ అతి ప్రమాదకరంగా ఉంది. ఒక పక్క ప్రభుత్వ పాఠశాల మరో పక్క ఇళ్లు ఉన్నాయి. ఒక్కోసారి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మంటలు వస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యను పరిష్కరించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

అధికారులకు విన్నవించినా..



అజ్మీరాతండాలో ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డు మధ్యలో ఉండడంతో ప్రజలు ఆ రోడ్డు మార్గం గుండా వెళ్లడం మానేశారు. దీంతో రోడ్డు నిరుపయోగంగా మారింది. ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలంటూ పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. ట్రాన్స్‌ఫార్మర్ అడ్డుగా ఉండటంతో సీసీరోడ్డు వేసేందుకు కూడా నోచుకోలేదు.

– రమేష్, అజ్మీరాతండా

ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలి



అమీనాబాద్‌లో రహదారికి వెంట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్‌కు ఒక పక్క పాఠశాల, మరో పక్క పంచాయతీ కార్యాలయం, ఎదురుగా హరిజన వాడకు వెళ్లే దారి ఉండడంతో జనసంచారం ఎక్కువగా ఉంది. ప్రమాదం సంభవించక ముందే ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి.

– సుంకర పుల్లారావు, అమీనాబాద్

నిధుల కొరతతో తొలగించలేకపోయాం

నిధుల కొరతతో మండలంలోని పలు గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించలేకపోయాం. రైతులు, స్థానికులు అవసరాల మేరకు వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు పనులను చేపడతాం.

– ఆర్.శ్రీనివాస్, విద్యుత్ ఏఈ, కోదాడ

గ్రామీణ పండుగలకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

అనంతగిరి : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో గ్రామీణ పండుగలకు అధిక ప్రాధాన్యం, గుర్తింపు లభించిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్త గోల్ తండాలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలలో బొడ్రాయి ప్రతిష్ఠ అత్యంత ముఖ్యమైన అంశంగా పేర్కొన్నారు. తెలంగాణాలో ప్రతి పండుగకు ఇంటి ఆడబిడ్డలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని, ఆడబిడ్డలు పాలు పొంగించాకే కార్యక్రమాలు మొదలు అవుతాయన్నారు. అనంతరం పోతురాజు, ముత్యాలమ్మ, విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమలలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరావు, సర్పంచ్ అజ్మీరా బుజ్జి శ్రీనివాస్, బాణోతు బాబునాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు ధనలక్ష్మి, ఉప సర్పంచ్ జ్యోతిరవి నాయక్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్ఠాపనలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం

గరిడేపల్లి : కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం ఐఎఫ్‌టీయూ అని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ అన్నారు. గరిడేపల్లిలో ఈనెల 23వ తేదీన నిర్వహించబోయే ఐఎఫ్‌టీయూ జిల్లా మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడల్ స్కూల్‌లో హాస్టల్ కాంట్రాక్ట్ వర్కర్లకు వేతనాలు పెరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గరిడేపల్లిలో జరిగే జిల్లా మహాసభను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాలు పార్వతమ్మ, సోమ, సక్కుబాయి, నాగమణి, అలివేలు, కనకరావు, రాజు, నగేష్, సుందరయ్య ఉన్నారు.



ఐఎఫ్‌టీయూ జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

నడిగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వేణుగోపాలపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎర్ర.లింగారెడ్డి, వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, డాక్టర్.అనిత, సర్పంచ్ గందమల్ల స్వరూప, ఎంపీటీసీ గోలి సునీత, పంచాయతీ కార్యదర్శి విజయ, పోటు ప్రసాద్, ఏఎన్ఎం గీత, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : మండలంలోని కిందితండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భరత్‌నాయక్ కోరారు. సోమవారం ఆయన స్థానికంగా కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వీరన్న నాయక్, మగతానాయక్, వైద్య బృందం, ఆశలు తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెం : వేణుగోపాలపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి

ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఎన్నిక

కోదాడరూరల్ : కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా టీయూడబ్ల్యూజే హెచ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పడిశాల రఘు, గౌరవ అధ్యక్షుడిగా నందిపాటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గంధం వెంకటనారాయణ, ఉపాధ్యక్షుడిగా చింతలపాటి సురేష్, కార్యదర్శులుగా నూకపంగు గోపాలకృష్ణ, శ్రీహరి, కోశాధికారిగా శేఖర్‌ను ఎన్నుకున్నారు.

కనీస వేతనాలు చెల్లించాలి

మఠంపల్లి : గ్రామ పంచాయతీల్లో ఏళ్ల తరబడి నామమాత్రపు వేతనాలతో పనిచేస్తున్న కార్మికులకు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్‌తో కలెక్టరేట్ వద్ద సోమవారం జరిగే ధర్నాకు సంఘీభావంగా స్థానిక మండల కార్యాలయాల వద్ద పంచాయతీ, ఏజెన్సీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు వెళ్లారు. సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రసూల్‌మియా, ఇంటి రవి, మైసయ్య, దేవదానం, రహీం, సైదా, శ్రీను, దాసు, నాగలక్ష్మి, నాగరాజు, అంజయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

కవయిత్రి మొల్లమాంబకు నివాళి



కోదాడరూరల్ : మొల్లమాంబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుమ్మరి సంఘం నాయకులు



మునగాల : మొల్ల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శాలివాహన వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

మునగాల : మండల కేంద్రంలోని గణపవరం క్రాస్‌రోడ్డులోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద సోమవారం కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను శాలివాహన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు సిరికొండ అంతయ్య మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాపతి జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అంతయ్య మాట్లాడుతూ కుమ్మరి కులానికి చెందిన మొల్లమాంబ మొల్ల రామాయణం రాయడం మా కులం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వచ్చే జయంతి నాటికి మండల కేంద్రంలో మొల్ల విగ్రహ ప్రతిష్ఠాపనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గొట్టిపర్తి సైదులు, ప్రధాన కార్యదర్శి పాలబిందెల వెంకట్రామనర్సయ్య, సభ్యులు సిరికొండ చంద్రయ్య, సిరికొండ రమేష్, సిలివేరు నర్సింహారావు, కోదాటి శ్రీనివాసులు, సిరికొండ రాజేష్, దామెర శ్రీనివాస్, పాలబిందెల శ్రీనివాస్, నాగరాజు, సుబ్బారావు, శాలివాహన సంఘం పెద్దలు వెంకయ్య, కృష్ణ, శ్రీను, యాదగిరి పాల్గొన్నారు.

మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

కోదాడరూరల్ : కవయిత్రి మొల్లమాంబ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కుమ్మరి సంఘం నాయకులు కోరారు. మొల్లమాంబ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొలి తెలుగు కవయిత్రి అయిన మొల్ల తమ కుమ్మరి సామాజిక వర్గానికి చెందినది కావడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. త్వరలో కోదాడలో మొల్ల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మామిడి రామారావు, చలిగంటి రామారావు, పొర్ల సత్యనారాయణ, చలిగంటి లక్ష్మణ్, సిలివేరు నరసింహారావు, శ్రీను, ప్రసాద్, మురళి, అఖిల్, సూర్యనారాయణ, దామోదర్, నరేష్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా

హుజూర్‌నగర్ రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం హుజూర్‌నగర్‌లోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామాల పరిశుభ్రతకు జీపీ సిబ్బంది వెట్టి చాకిరీ చేస్తున్నా వారికి జీతాలు చెల్లించకుండా పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, శ్రీను, చంటి, రత్నం, సైదమ్మ, హుస్సేన్, గౌస్, ఎల్లమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గరిడేపల్లి : గడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



నేరేడుచర్ల : కృష్ణవేణి స్కూల్‌లో..



నేరేడుచర్ల : దిర్శించర్లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వై.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు జగన్‌మోహన్‌రెడ్డి, రమేష్, నళిని విద్యార్థులు ఉన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..

మండలంలోని దిర్శించర్లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా దీక్షిత, డీఈఓగా నాగసింధు, ఎంఈఓగా యామిని, హెచ్‌ఎంగా నందులు వ్యవహరించి ఆకట్టుకున్నారు. పాఠశాల హెచ్‌ఎం కె.మాధవి, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, స్వాతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నాగమణి విద్యార్థులు ఉన్నారు.

గడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సువర్ణ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ..

కోదాడరూరల్ : మండల పరిధిలోని గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006–2007 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 16 సంవత్సరాల తర్వాత కలుసుకున్న బాల్య స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకుని ఆనందపడ్డారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎన్ రెడ్డి, వెంకట్, వేణుగోపాల్‌రావు, రాఘవాచార్యులు, పవన్‌కుమార్, వెంకయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.



నాటి గురువులతో పూర్వ విద్యార్థులు

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తిపై ఫిర్యాదు



నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

నేరేడుచర్ల: మహిళలపై అసభ్యకరంగా, ఉద్దేశపూర్వకంగా మాట్లాడిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పార్థనబోయిన విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, వెంటనే నకిరేకల్ ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల ఉపాధ్యక్షులు ఉరిమళ్ల రామ్మూర్తి, జూలూరు అశోక్, పల్లెపంగ వీరబాబు, ప్రధాన కార్యదర్శులు దిద్దకుంట్ల విజయ్‌రెడ్డి, కొణతం నాగిరెడ్డి, సతీష్, ప్రవీణ్, సైదిరెడ్డి, నాగిరెడ్డి, సైదులు తదితరులున్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



హుజూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న భారత జాగృతి నాయకులు



నేరేడుచర్ల : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, నాయకులు

హుజూర్‌నగర్ : భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను సోమవారం హుజూర్‌నగర్‌లో జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో కవిత పేరు మీద ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకుడు మస్తాన్, జిల్లా కోకన్వీనర్ కె.గోవర్ధన్, కేఎల్ఎన్ రెడ్డి, బి.లక్ష్మి, డి.నారాయణ, ఎస్‌కే రహీమా, నాగేశ్వరరావు, నర్సింహారావు, వి.సుధాకర్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, భద్రి, ఉమా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, నాయకులు రమేష్‌బాబు, లింగయ్య, శ్రీనివాస్, నాగరాజు, నాగార్జున తదితరులు ఉన్నారు.

'నాటు నాటు'కు ఆస్కార్ రావడంపై స్వీట్ల పంపిణీ

మఠంపల్లి : మండలంలోని కొత్తతండాలో తెలుగు చలనచిత్రం ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం రాత్రి గిరిజన యువకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు రంగానాయక్, సూర్యానాయక్, వెంకన్న, రూపా, నాగార్జున, మట్టయ్య, గోపి, జానీ, దళపతిసింగ్, తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లి : కొత్తతండాలో స్వీట్లు పంపిణీ చేస్తున్న రంగానాయక్

పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు విఫలం

కోదాడరూరల్ : పేదరిక నిర్మూలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి సుంకర రమేష్ బాబు అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఈ నెల 24, 25 తేదీల్లో జరగనున్న గ్రామీణ పేదల సంఘం ఆరవ రాష్ట్ర మహాసభల కరపత్రాలను సోమవారం పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వారు ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా నేటికీ తిండి లేక అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో నాయకులు పేదల అభివృద్ధికి అనేక హామీలు ఇస్తున్నారు తప్ప వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు అందరికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే పేదరికం పోతుందన్నారు. కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యత కేంద్ర పార్టీ పట్టణ కార్యదర్శి బాలాజీనాయక్, జలందర్, నాగరాజు, కిరణ్, శంకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాగిరెడ్డి, తదితరులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కోదాడరూరల్ : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాపుగల్లులో రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత కార్యక్రమంలో పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆగంతకులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగినప్పుడు చెప్పొద్దని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సాయిప్రశాంత్, పోలీస్ సిబ్బంది, కళాజాత బృందం సభ్యులు ఉన్నారు.

యువత ఆర్థికంగా నష్టపోవద్దు

మఠంపల్లి : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఇరుగు రవికుమార్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పార్వతీకొండానాయక్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత ఈజీ మనీకి అలవాటు పడి వెబ్‌సైట్లలో వచ్చే మెసేజ్‌లకు స్పందించి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంఈఓ చత్రునాయక్, అధికారులు తదితరులు ఉన్నారు.